# 8
# సమస్త జనులకు బాప్తిస్మం

"మరియు – మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును'' (మార్కు 16:15, 16).

యెరూషలేము మొదలుకొని (లూకా 24:47), సర్వలోకానికి వెళ్లి సమస్త జనులకు సువార్తను ప్రకటించవలసినదిగా యేసు తన అనుచరులకు ఆజ్ఞాపించారు (మత్తయి 28:19; మార్కు 16:15, 16). పేతురు, పెంతెకొస్తు దినాన (అపొ. 2:1), యేసు నామమున పాపక్షమాపణను తొలిగా ప్రకటించాడు. ఆ వర్తమానం అక్కడ ఉన్న వారికిని, వారి పిల్లలకు, దూరస్థులందరికిని – అన్ని కాలాల్లోని అన్ని దేశాలలో ఉన్న జనులందరికి వర్తిస్తుందని అతడు తెలిపాడు (అపొ. 2:39). యేసు వారికిచ్చిన కార్యక్రమాన్ని అనుసరించి ఆది క్రైస్తవులు జరిగించిన పనులను కార్యగ్రంథం తెలియజేస్తుంది (అపొ. 1:8).

కార్యగ్రంథంలో కన్పించిన విధంగా బాప్తిస్మం యొక్క మంచి సంక్షిప్త వర్ణనను ఫ్రెడెరిక్ డేల్ బర్నర్ వ్రాశాడు: ''కార్యగ్రంథంలో వ్యక్తిగతమైన రక్షణకు సంబంధించిన వాస్తవాలతో కూడిన పదం – బాప్తిస్మం: సువార్త సందేశం, మారుమనస్సు, పాపక్షమాపణ, పరిశుద్ధాత్మ యొక్క వరం, సంఘంలో చేర్చబడడం అందులో యిమిడి ఉన్నాయి.''[1]

రక్షింపబడడానికి ఒకడు చేయవలసినదంతా కార్యగ్రంథంలోని ఏ మార్పు పొందిన రికార్డులోను దాఖలు చేయబడలేదు; దానికి బదులు, కొన్ని సందర్భాల్లో మారుమనస్సును గూర్చియు, అనేక సందర్భాల్లో వర్తమానం విని, విశ్వసించి, బాప్తిస్మం పొందిన దానిగూర్చియు ప్రస్తావించబడింది. అవసరమైన ఒకటి చేర్చబడినప్పుడు, మిగిలిన వాటిని భావించవలసియుంటుంది. ఇది సత్యం కానట్టయితే, రక్షణకు వీటికంటె యితర లేఖన భాగాల్లో సూచింపబడిన ఏ ఒక్కటియు అంత గట్టిగా తీసికొనవలసిన అవసరం లేదని చెప్పవచ్చు (మార్కు 16:16; అపొ. 2:38).

మొదటి శతాబ్దపు ప్రపంచంలో సువార్త ఎలా వ్యాపించిందో కార్యగ్రంథం తెలియజేసింది. ఆరంభ క్రైస్తవుల కార్యకలాపాలు యేసు క్రీస్తు యొక్క అధికారాన్ని (నామాన్ని) ఆధారం చేసికొన్నాయి (కొలస్సీ. 3:17). ఈ కార్యకలాపాలు: ఉపదేశం, అద్భుతాలు, బాప్తిస్మంతో కూడి ఉన్నాయి (అపొ. 2:38; 3:6, 16; 4:10, 12, 30; 5:41; 8:12, 16; 9:27, 28; 10:43, 48; 15:26; 16:18; 19:5; 22:16).

## వర్తమానం

పెంతెకొస్తు దినాన జరిగిన గొప్ప ప్రత్యుత్తరం, దాన్ని వెంబడించిన అనేక మార్పుల తరువాత (అపొ. 2:41; 4:4; 5:14; 6:1, 7), పౌలు అనబడిన సౌలు యొక్క కార్యాన్ని బట్టి ఏర్పడిన హింస రేగినంతవరకు, సంఘం ప్రాథమికంగా యెరూషలేములోనే కేంద్రీకృతమైయుంది

(అపో. 8:3; 13:9). అప్పుడు అది లోకంలోని యితర భాగాలకు వ్యాపింపనారంభించింది. ఫిలిప్పు సమరయ పట్టణంలోను (అపో. 8:5), ఆ తరువాత ఐతియోపీయుల కోశాధికారికిని ప్రకటించాడు (అపో. 8:35).

క్రీస్తును ప్రకటించడమనే దానిలో యేసుక్రీస్తు నామాన్ని గూర్చి (అపో. 8:5, 35), బాప్తిస్మాన్ని గూర్చి (అపో. 8:12, 36), యేసు మరణాన్ని గూర్చి (అపో. 2:23, 36; 3:15; 4:10; 5:30; 10:39; 13:28), ఆయన రాజ్యాన్ని గూర్చి (19:8; 20:25; 28:23, 31), ఆయన పునరుత్థానాన్ని గూర్చి (అపో. 2:24, 32; 3:15; 4:2, 10, 33; 10:40; 13:30; 17:3, 18, 31; 23:6; 24:15, 21; 26:8, 23; 1 కొరింథీ. 2:1, 2) బోధించడం స్పష్టంగా చేర్చబడింది. కార్యగ్రంథంలో ఎక్కడను – యేసు మరణం, ఆయన రక్తం పాపాలను క్షమిస్తాయని చెప్పబడలేదు. ఏదియెలాగున్నా, ఇది వర్తమాన భాగంలో చేర్చబడియుంటుంది, ఏలయనగా యేసు రక్తం ప్రతి పాపంనుండి మనలను పవిత్రులనుగా చేస్తుంది (1 యోహాను 1:7). ఆయన రక్తమందలి విశ్వాసం ద్వారా నీతిమంతులంగా తీర్చబడడం జరుగుతుంది (రోమా 3:25), రక్తం చిందింపబడకుండ పాపక్షమాపణ లేనే లేదు (హెబ్రీ. 9:22). క్రీస్తు సిలువను గూర్చి పౌలు ప్రకటించినట్టు కార్య గ్రంథంలో దాఖలు చేయబడకపోయినా, (కార్యగ్రంథంలో పౌలు యొక్క ప్రసంగాలను పరిశీలించి చూడు 13:16–47; 14:15–17; 17:22–31; 20:18–35; 22:3–21; 23:6; 24:10–21; 26:4–23). తాను సిలువను ప్రకటించినట్టు పౌలు వ్రాశాడు (1 కొరింథీ. 2:1, 2). మార్పుల విషయంలో చెప్పిందంతగాని, చేసిందంతగాని, కార్యగ్రంథంలో దాఖలు చేయబడలేదనడానికి యిది చాలినంత రుజువైయుండాలి. రక్షణ విషయంలో క్రొత్త నిబంధన ఉపదేశమంతటిని ఒకచోట క్రమబద్ధంగా చేర్చి చూస్తేనే – రక్షణ యొక్క సంపూర్ణమైన రూప చిత్రాన్ని నిర్ణయించడానికి వీలుకలుగుతుంది.

## ఫిలిప్పు యొక్క ప్రకటన

ఫిలిప్పు ప్రకటించిన వర్తమానం పేతురు పెంతెకొస్తు దినాన (అపో. 2:1) యెరూషలేములో ప్రకటించిన వర్తమానం వంటిదైయుండి ఉంటుంది (అపో. 2:38; లూకా 24:47). ఫిలిప్పు యెరూషలేములో అపొస్తులందరితోను (అపో. 6:2–5), అపొస్తలుల బోధయందు భక్తితో కొనసాగిన యితరులైన అనేకులతోను ఉన్నాడు (అపో. 2:42). గనుక, అతడు వారి బోధను బాగుగా ఎరిగినవాడై, వారు ప్రకటించిన ఉపదేశాన్ని అతడు కూడా ప్రకటించుతున్నట్టున్నాడు. ఫిలిప్పు యొక్క ప్రకటనకు జనులు బాప్తిస్మంతో బదులిస్తున్న దాన్నిబట్టి ఈ వాస్తవం బలపరచబడుతుంది (అపో. 8:12, 35–39), పేతురు ప్రసంగించినప్పుడు జరిగినట్టే జరిగింది (అపో. 2:41).

అటు పేతురును విన్నవారు భక్తిగల యూదులైయున్నా (అపో. 2:5), ఇటు ఫిలిప్పును విన్నవారును పాపులైయున్నా, యేసు రక్తంద్వారా రక్షణ పొందవలసిన వారైయున్నారు (రోమా 3:23–25). ఈ కారణాన్ని బట్టి, ప్రజలందరికి వర్తించే వర్తమానం వారికి యివ్వబడింది. (అపో. 15:9). యెరూషలేములో ప్రారంభమయ్యే ఆ వర్తమానం సకల జనులలో ప్రకటింపబడవలెనని ప్రభువైన యేసు చెప్పారు (లూకా 24:47). మానవాళి యెడల దేవుని వైఖరి

ఒకేవిధంగాను, పక్షపాతం లేనిదిగాను ఉంది (రోమా 2:5-11). పేతురు యొక్క మొదటి ప్రసంగాన్ని విన్నవారందరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలసి ఉన్నట్టయితే (అపొ. 2:38), ఫిలిప్పు ప్రకటించిన జనులతో చేర్చి, అంతటను అందరును అదే పని చేయవలసినవారై ఉంటారు.

ఫిలిప్పు యొక్క ప్రకటనకు బదులిచ్చిన వారందరు బాప్తిస్మం పొందారు (అపొ. 8:12, 38). పెంతెకొస్తు దినాన పేతురు ప్రకటించిన వర్తమానాన్నే వారికి కూడ ప్రకటింపబడిన విషయం చెప్పబడకపోయినా, వారికి అదే వర్తమానం ప్రకటింపబడిందనే నిర్ణయానికి రావచ్చు. ''నీటి మూలముగాను ఆత్మమూలముగాను'' జన్మించడమనడానికి కార్యగ్రంథం దేవుని యొక్క చారిత్రక వ్యాఖ్యానమైయుంది. దేవుని రాజ్యంలో ప్రవేశించడానికి అటు నీతిమంతుడైనా, అనీతిమంతుడైనా, ప్రతి ఒక్కడు క్రొత్తగా జన్మించాలని ప్రభువైన యేసు నీకొదేముకు తెలిపారు (యోహాను 3:3-5; అపొ. 8:12).

ఐతియొపీయుని మార్పుపై బర్నర్ మంచిగా వ్యాఖ్యానించాడు:

> లేఖన భాగంలో పాపక్షమాపణను గూర్చి ప్రస్తావించలేదు సరిగదా, నపుంసకుడు నమ్మినట్టు కూడా చెప్పబడలేదు. అయితే బాప్తిస్మం వీటినన్నిటిని తెలుపుతుంది. కార్య ''గ్రంథంలో'' బాప్తిస్మం - ''విశ్వాసం'', ''క్షమాపణ'' అనేవాటిని చెప్పుతుంది, ''పరిశుద్ధాత్మ అను వరం'' అనేదాన్ని సహితం తక్కువ అనిశ్చయంగా అది చెప్పడం లేదు (2:38-41). వ్యక్తిగతమైన రక్షణకు సంబంధించిన వాస్తవాలన్నిటితో బాప్తిస్మం కార్యగ్రంథమందు చేర్చబడిన పదమైయుంది; సువార్త సందేశం, మారుమనస్సు, క్షమాపణ, పరిశుద్ధాత్మ అను వరం, సంఘ ప్రవేశం అందులో యిమిడి ఉన్నాయి.[2]

ఐతియొపీయుని గూర్చి చెప్పబడిన దానినుండి, కొన్ని నిర్ణయాలకు మనం రావచ్చు: (1) అతడు యేసును గూర్చి బోధింపబడ్డాడు (అపొ. 8:35); (2) బాప్తిస్మం పొందడం ద్వారా యేసు యొక్క చిత్తానికి అతడు లోబడకోరాడు (అపొ. 8:36); (3) యేసే మెస్సీయాయని అతడు విశ్వసించాడు; (4) యూదుడుగా ఉండడంనుండి అతడు క్రైస్తవుడుగా మారడానికి యిష్టపడ్డాడు (అపొ. 8:36) - మారుమనస్సు పొందడానికి యిష్టపడ్డాడన్న మాట; (5) అతడు బాప్తిస్మం పొందాడు (అపొ. 8:38), పాపక్షమాపణ పొందాలనే తన కోర్కెను అతడు బయలు పరచుకొన్నాడు. యేసు యొక్క అనుచరులుగా మారిన వారందరు ఏ విధానాన్ని అనుసరించారో, తాను కూడా అదే పద్ధతిని అనుసరించినట్టు మార్పుల రికార్డులో గుప్తం చేయబడింది.

## సౌలు యొక్క మార్పు

పౌలు అనబడిన సౌలు యొక్క మార్పును గూర్చిన మూడు వర్ణనలు (అపొ. 13:9), ఒకటి లూకా రిపోర్టు చేసిన తీరు (అపొ. 9:1-20), పౌలుచే రెండు మార్లు చెప్పబడిన విధానం (అపొ. 22:1-16; 26:1-18), సంఘ చరిత్రలో అతని మార్పు యొక్క ప్రాముఖ్యత సూచింపబడింది. యేసు సౌలుకు ప్రత్యేకమైన ఉద్దేశం (అపొ. 26:16లో యేసుచే చెప్పబడినట్టు) కొరకు ప్రత్యక్షమయ్యారు - అపొస్తలుడుగానుండ నాజ్ఞాపించడానికి. అన్యజనులకు అతడు ఒక

ప్రత్యేకమైన ప్రతినిధి (గలతీ. 1:1; అపొ. 26:16-18).

అతడు రక్షింపబడినట్టు అభయమియ్యడానికి యేసు సౌలుకు ప్రత్యక్షం కాలేదు; దానికి బదులుగా, అతడు ఏమి జరిగించాలో అది చెప్పబడుటకు దమస్కు వెళ్లవలసిందిగా యేసు చెప్పారు (అపొ. 9:6; 22:10), మరియు అంతట ఉపదేశించడానికి అననీయాను పంపాడు (అపొ. 22:14-16). క్రీస్తు కొరకు తాను జరిగించబోయే పని విషయంలో అతడు ప్రత్యేకమైన వ్యక్తియైయున్నా, తన పాపములు కడిగివేయబడడానికిగాను తక్కినవారు ఎలా చేయవలసి వచ్చిందో అతడు కూడా అలాగే చేయవలసి వచ్చింది (అపొ. 22:16).

అపొ. 22:16పై బర్నర్ యొక్క వ్యాఖ్యానం ఆలోచింపదగినదిగా ఉంది:

> అననీయ యొక్క ఉపదేశాన్ని పౌలు (యిలా) జ్ఞాపకం చేసికొంటాడు: ''నీవు తడవు చేయుట ఎందుకు? లేచి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొని, ఆయన నామమును బట్టి ప్రార్థన చేయుము'' (22:16). పౌలు యొక్క పాపాలు తొలగింప బడడానికి బాప్తిస్మమందు అది జరిగించబడాలి. ''పాపక్షమాపణ నిమిత్తం... బాప్తిస్మం పొందు'' (అపొ. 2:38) అనేదానికి కార్యగ్రంథంలో పెంతెకొస్తు తరువాత జరిగిన బాప్తిస్మంతో దీనికి సంబంధముంది.
>
> ... పౌలు లేచి బాప్తిస్మం పొందవలసియుంది. దీన్ని క్రియయనిగాని, షరత్తు అనిగాని ఎవడైనా అన తలచుకొని – ఈ పద జాలం ఉపయోగించకుండేలా సలహా యిచ్చినట్టయితే – అప్పుడు బాప్తిస్మానికి నడిచే ఒకే ''షరత్తు'' ఉంటుంది. అయినా, లూకా దీన్ని నొక్కి పలికినట్టు, దీన్ని గట్టిగా చెప్పనివ్వు; (అదేమంటే) ఈ నడక విశ్వాసంచే బలపరచబడినదై ఏలికయైయున్న ప్రభువుచే జరిగించబడినదైయుంది (ఉదా. అపొ. 3:16తో పోల్చి చూడు).
>
> ఏదియెలాగున్నా, ఇది మానవ బాధ్యతయైయుంది. ఈ బాధ్యతను జరిగింప తప్పిపోయినప్పుడు, కార్యగ్రంథంలో చెప్పబడినంత తీవ్రంగా అది తీసికోబడలేదు గనుక యింకోమార్గంలో మనము దోషం చేసినవారం కావచ్చు (అంటే, అది ఆత్మసంబంధమైన, రిగోరిస్టిక్ బాధ్యత కాదు, అది సాధారణమైన బాప్తిస్మమే).
>
> ఇక్కడ వ్యాకరణ భాగంలో కూడా వ్యక్తిగత బాధ్యతను గూర్చి నొక్కి చెప్పబడింది. ''బాప్తిస్మం పొంది,'' ''కడిగి వేసికొని'' అనేవి aorist imperative voiceలో వాక్య నిర్మాణం చేయబడింది. ఈ ఉపకృతి ప్రయోగా (middle voice)నికి ''నీవే బాప్తిస్మం పొంది'' అనే అర్థం ఉండనవసరం లేదు, మరియు ''నీవే కడిగి వేసికొనుము'' అనే అర్థం కానేరదు, అయితే ''బాప్తిస్మం పొంది, కడిగివేసికో'' అనే అర్థాన్నిస్తుంది. అయినప్పటికిని పౌలు దానిని జరిగేటట్లు చేశాడు. క్రొత్త నిబంధన బాప్తిస్మంలో మానవ బాధ్యత, దేవుని జోక్యం ఉన్నట్లు చూస్తాం. రెండింటిని కాదనలేము.
>
> జాబితాలు వేయబడిన ఏ షరత్తులకు పౌలు సిఫారసు చేయబడలేదు గాని, అతడు బాప్తిస్మం పొందడానికి ప్రోత్సహింపబడ్డాడు. ''ఒక మనుష్యుని విధేయతవలన'' అనే పౌలు యొక్క విధానాన్ని మనం ఉపయోగించినట్టయితే ముందుగా సాధింపబడిన షరత్తులన్నింటిని దేవుడు బాప్తిస్మమందు వర్తింపజేస్తారు (రోమా 5:19).[3]

బాప్తిస్మం వద్ద – దేవునిచే పాపాలు కడిగివేయబడడం దేవుని చిత్తం గనుక వినువాడు విశ్వాసంతో దాన్ని స్వీకరించి ఆ స్థలానికి వెళ్లి బాప్తిస్మం పొందడం అతని బాధ్యతయై ఉంటుందని అపొ. 22:16 బోధిస్తుంది. ఆత్మ సంబంధమైన బాప్తిస్మాన్ని గూర్చి కార్య

గ్రంథంలోని ఉపదేశమంతటిని ఈ లేఖన భాగం సంగ్రహం చేస్తుంది. ఈ లేఖన భాగంలో తన జీవితంలోని పాపం తీసివేయబడే సంఘటనను తెలిపాడు – అది కార్యగ్రంథం యొక్క పలు రంగుల తెరతో సజావుగా కలిసిపోతుంది. క్రైస్తవుడైన ఒకని ఆత్మసంబంధమైన తీవ్ర కృషివలన బాప్తిస్మానికి ముందుగాని వెనుకగాని పాపం తొలిగించబడదు. ఒకని క్రైస్తవునిగా చేసే బాప్తిస్మమందు అది తొలిగించబడుతుంది. ఇది దేవుని కృపయైయుంది.[4]

యేసునందు విశ్వసించి మారుమనస్సు పొందిన ఒకనివలె పౌలు బాప్తిస్మం పొందాడు. క్రైస్తవులను హింసించడానికి అతడు దమస్కుకు వెళ్లుతున్నాడు, అయితే అతడేమి చేయాలో చెప్పబడడానికి తాను పట్టణంలోనికి వెళ్లాలనే ప్రభువు యొక్క ఉపదేశానికి అతడు విధేయత చూపడంవలన యిది స్పష్టమౌతుంది (అపొ. 9:6; 22:10). అతడు అక్కడికి వెళ్లినప్పుడు, క్రైస్తవులను హింసించడానికి బదులు, అతడు ఉపవాసముండి (అపొ. 9:9), ఆ పై ఉపదేశం వచ్చేవరకు ప్రార్థిస్తున్నాడు (అపొ. 9:11). అతడు విశ్వసించి, మారుమనస్సు పొందినా, అతని పాపాలు యింకను కడిగివేయబడలేదు. క్రీస్తునందలి అతని విశ్వాసం తనలో మార్పు కలిగించినా, ''... లేచి, బాప్తిస్మం పొంది నీ పాపములను కడిగివేసికొని, ఆయన నామాన్నిబట్టి ప్రార్థన చేయుమని'' అతడు చెప్పబడ్డాడు (అపొ. 22:16).

''ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి,'' బాప్తిస్మం పొంది నీ పాపములను కడిగివేసికొనుమని అననీయ చెప్పినందున, అతడు బాప్తిస్మం పొందినప్పుడు గాక, అతడు ప్రార్థించినప్పుడు అతని పాపాలు కడిగివేయబడినట్టు కొందరు నిర్ణయానికి వచ్చారు. అలాటి నిర్ణయం రెండు కారణాలను బట్టి సత్యమైయుండ నేరదు:

(1) ''ప్రార్థించు'' అనే మాటకు *epikalleomai* అనే పదం ఉపయోగింపబడింది. పిలువబడినవాని రెండవ పేరును అది సూచించియుండవచ్చు (లూకా. 22:3; అపొ. 1:23; 4:36; 10:5; మొదలైనవి) లేక అది ఒకనికి చేయు విన్నపాన్ని సూచించియుండవచ్చు (అపొ. 25:11, 12, 21, 25). పాపి యేసు నామాన తన విన్నపాన్ని సమర్పిస్తాడు (అపొ. 2:21; రోమా 10:13). పెంతెకొస్తు దినాన (అపొ. 2:21) పేతురు యోవేలు 2:32ను కోట్‌చేయడంలో కొంత ప్రాముఖ్యతను కనుగొనవచ్చు (''ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయు ప్రతివాడును రక్షింపబడును''). తామేమి చేయాలో తెలిసికోగోరినవారికి, ''మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు'' (అపొ. 2:38) అని అతడు చెప్పాడు. ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయడమంటే – బాప్తిస్మం పొందే సమయంలోపాపక్షమాపణ కొరకు యేసు నామాన విన్నవించుకొనడం. ఆ సమయంలోనే రక్షణ కొరకు ప్రభువు నామాన్నిబట్టి ప్రార్థించాలి.

(2) అపొ. 22:16లో ''ప్రార్థించు'' అనే పదం – *aorist participle*గా ఉంది. ''లేచి,'' ''బాప్తిస్మం పొంది'' అనే ప్రధాన క్రియా వాచకాలను వెంబడిస్తుంది. *Aorist* సూత్రాన్ని క్రియావాచకం వెంబడించినప్పుడు, అది దాదాపు ఎల్లవేళలా అసమాపక క్రియ యొక్క సంభవాల కలయికయై ఉంటుందని రాబర్ట్ సన్ అంటాడు.[5] ''బాప్తిస్మంపొంది,'' ''కడిగివేసికొనడం'' జరిగినప్పుడు ''ప్రార్థించుట'' అనే *aorist participle* యొక్క కార్యం జరుగుతుందని భావం. కడిగివేయబడేలా ఒకని విన్నపం బాప్తిస్మం పొందే సమయంలో జరుగుతుంది (1 పేతురు 3:21చూడు).

## బాప్తిస్మం యొక్క యితర ఉదాహరణలు

కార్యగ్రంథంలో దాఖలు చేయబడిన ప్రతి మార్పు యొక్క సమాచారం లూకా తెలియజేసిన ఉద్దేశాన్నిబట్టి దాని సంపూర్ణతలో మార్పు కలిగియుంది. పాపక్షమాపణ, క్రొత్త జీవితం యొక్క అవసరత దాని సంయుక్త రూప చిత్రం సూచిస్తుంది. వర్తమానం యేసు, పాపక్షమాపణ నిమిత్తం యేసునందలి విశ్వాస ప్రత్యుత్తరం, మారుమనస్సు, బాప్తిస్మం కావాలి. జరిగిన ప్రతి మార్పు సందర్భంలో యివన్నీ దాఖలు చేయబడలేదు; అయినా లూకా యొక్క రచనా విధానం వీటన్నిటిని సూచిస్తుంది. ఎలాగంటే, ఒక సందర్భంలో ఒకటి అవసరమైనప్పుడు, తక్కినవి కూడా అవసరమై ఉంటాయి. అంటే, దానికి అర్థమేమంటే – సంఘటనలన్నీ సరిగా ఆలోచించినప్పుడు మాత్రమే మార్పు యొక్క రూపచిత్రం పూర్తియౌతుంది.

క్రీస్తు ప్రకటింపబడ్డారు (అపొ. 2:22–36; 4:12; 8:5, 35; 10:36–43); అయినా, యిది ప్రతి సంఘటనలో ప్రస్తావించబడలేదు (16:13, 32; 18:4). క్రీస్తును గూర్చి ఏమని ప్రకటింపబడిందో అది ఎల్లవేళలా చేర్చబడలేదు (అపొ. 8:5, 35), కాని యేసు యొక్క మరణాన్ని గూర్చి, ఆయన మృతులలోనుండి లేచిన ప్రభువును, లోకరక్షకుడైన సంగతిని గూర్చి తప్పక చేర్చబడియుంటుంది. ఒకడు రక్షింపబడడానికి ఏమి చేయాలనేదాని గూర్చియు సత్యమే అయ్యుంటుంది. ఎందువలనంటే – చెప్పబడిన ప్రతిదీ, చేయబడిన ప్రతిదీ (అపొ. 2:40) ఏ ఒక్క సందర్భంలోను బయలుపరచబడలేదు గనుక.

కొన్ని సందర్భాల్లో వ్యక్తులు విశ్వసించాలని చెప్పబడ్డారు (అపొ. 10:43; 13:39; 16:31); కొన్ని సందర్భాల్లో వారు మారుమనస్సు పొందాలని చెప్పబడ్డారు (అపొ. 2:38; 3:19; 17:30; 26:20); కొన్ని సందర్భాల్లో వారు బాప్తిస్మము పొందవలెనని చెప్పబడిరి (అపొ. 2:38; 10:48; 22:16). అనేక సందర్భాల్లో వారు విశ్వసించినట్టు చెప్పబడింది (అపొ. 4:4; 8:12, 13; 9:42; 11:17, 21; 13:12, 48; 14:1; 17:4, 12, 34; 18:8; 19:18). ప్రతి ఒక్కరు మారుమనస్సు పొందినట్టు ఏ సందర్భంలోను వ్రాయబడలేదు. అనేక సందర్భాల్లో వారు బాప్తిస్మం పొందినట్టు దాఖలు చేయబడింది (అపొ. 2:41; 8:12, 38; 9:18; 16:15, 33; 18:8; 19:5). సమగ్రంగా ఏర్పడిన రూప చిత్రం సూచించేదేమంటే – ర క్షణను వెదకేవారు సువార్తయందు విశ్వాసముంచారు, మారుమనస్సు పొందారు, పాప క్షమాపణ కొరకు బాప్తిస్మం పొందారు.

సంఘటనలన్నిటిలో బాప్తిస్మం యేసు నామాన జరగాలని చెప్పబడలేదు (అపొ. 8:38, 39; 9:18; 16:33; 18:8; 22:16), కాని అలా చెప్పబడినట్టు మనం ఊహించవచ్చు (అపొ. 4:12). నమ్మి బాప్తిస్మం పొందినవాడు మారుమనస్సు పొందినట్టు చెప్పబడకపోయినా, (యోహానుచే మార్పు పొందినవారు సహితం మారుమనస్సు పొందినట్టు చెప్పబడలేదు, మత్తయి 3:2; లూకా 3:3), అయితే వారు మారుమనస్సు పొందినట్టు ఊహించవచ్చు. బాప్తిస్మం విషయంలో కూడా అదే సత్యం – నమ్మినవారందరు బాప్తిస్మం పొందారని చెప్పబడకపోయినా సరే – ఎందుకంటే నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షింపబడునని ప్రభువైన యేసే చెప్పారు గనుక – అది అలా జరిగినట్టు భావించవచ్చు. రక్షణకు అవశ్యమని ప్రభువు ఏమి కోరారో వాటన్నిటిని దైవ ప్రేరేపితులైన వారెవరూ చెప్పక తప్పిపోయి ఉండరు.

## రక్షణకు సంబంధించని సంఘటనలు

దాఖలు చేయబడిన మార్పులతో కూడిన కొన్ని సంభవాలు రక్షణకొరకై, క్రీస్తు ప్రభువు కోరినవాటిలో భాగమైయుండక, తక్కిన మార్పులలో అవి జరగాలని కోరబడలేదు: 1) తనకు సాక్షియైయుండేలా ప్రత్యేకంగా ఎన్నిక చేయబడ్డాడని తెలపడానికే ప్రభువు అతనికి వ్యక్తిగతంగా ప్రత్యక్షమయ్యారు (అపొ. 26:16–18). ప్రభువైన యేసు అతనికి ప్రత్యక్షమైన తరువాత సహితం, అతడు యింకను తన పాపంలోనే ఉన్నాడు, వాటిని కడిగివేసికొనడానికిగాను అతడు బాప్తిస్మం పొందవలసి వచ్చింది (అపొ. 22:16). 2) తాము బాప్తిస్మం పొందక ముందు కొర్నేలీయు, అతని యింటివారును, తన స్నేహితులలో కొందరు పరిశుద్ధాత్మను పొందారు. అయినా, యూదులవలె అన్యజనులు కూడా రక్షణకై అంగీకరింపబడతారని తరువాత తరములవారికి అది దేవుడు ప్రకటించిన ఒక ప్రత్యేకమైన సంఘటనయైయుంది (అపొ. 15:7–9). పేతురు ప్రకటించిన మాటల ద్వారా వారికి రక్షణ ప్రాప్తించింది (అపొ. 11:14), వాటిలో యేసునందు విశ్వాసముంచడం (అపొ. 10:43), బాప్తిస్మం పొందడం అనేవి చేర్చబడ్డాయి (అపొ. 10:47, 48).

ఈ మొదటి అన్యజనుల మార్పును గూర్చి బర్నర్ యిలా వ్రాశాడు:

> 11వ అధ్యాయంలో, కైసరయలో సంభవించిన దానిని పేతురు యెరూషలేము సంఘానికి తిరిగి ప్రదర్శన మిచ్చాడు. ''మొదట మనమీదికి దిగిన ప్రకారము పరిశుద్ధాత్మ వారి మీదికిని దిగెను'' అని కొర్నేలీ యింటివారి మీదికి వచ్చినట్టు అతడు నొక్కి చెప్పాడు (15 వ.). విశేషంగా ఎత్తిచూపిన యిది ప్రాముఖ్యమయ్యింది. ''ఎల్లప్పుడు ప్రతి వారిమీదికి వచ్చినట్టే కొర్నేలీ యింటివారి మీదికి పరిశుద్ధాత్మ వచ్చాడని'' పేతురు చెప్పలేదు. కైసరయలో జరిగినదానికి సమాంతరం పేతురు గియ్యాలంటే, తనకు తెలిసినది ఆరంభంలో జరిగిందే. పెంతెకొస్తు తరువాత పెంతెకొస్తు యొక్క ప్రత్యక్షతలు సాధారణంగా జరగనివి మాత్రమే కాకుండ, అలాటివి యికను తెలియబడకయే ఉండి పోయియుండవచ్చు.[6]

అన్యజనులు సువార్త విని విశ్వసించాలని దేవుడు కోరుకున్నందునను, వారికి పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చి దానిని ఎరుక చేసినందునను (అపొ. 15:7–9), కొర్నేలీయు అతని యింటివారును బాప్తిస్మం పొందకుండ ఏ నరుడును ఆటంకపరచ హక్కు లేని వాడైయుంటాడు (అపొ. 10:47). అలా జరిగించడం దేవుని ఎదిరించడమే ఔతుంది (అపొ. 11:17), అలాటి అడుగు వేయడానికి పేతురు సిద్ధపడి యుండలేదు. పరిశుద్ధాత్మ అనుగ్రహించిన అసాధారణమైన ఈ విధానం సాధారణమైన పద్ధతియని భావించకూడదు. పరిశుద్ధాత్మలో అన్యజనులకు బాప్తిస్మం యివ్వడం ద్వారా, అన్యజనులకు కూడా రక్షణ అనుగ్రహింపబడుతుందని, బాప్తిస్మం పొందిన యూదులవలె అన్యజనులు కూడా అదే అంతస్థులో క్రైస్తవులైయుంటారని దేవుడు రుజువు గావించాడు. దేవుడు దాన్ని ఒకసారి రుజువుపరచిన తరువాత తిరిగి రుజువు చేయనవసరముండదు. ఈ కారణాన్నిబట్టి, నీటి బాప్తిస్మానికి ముందు పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఎన్నడు సంభవించదు.

## 1 కొరింథీ 12:13

మొదటి కొరింథీయులకు వ్రాసిన పత్రికలో చెప్పినదేమనగా, ''ఏలయనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసినవారమైతిమి.'' యూదులకును, అన్యజనులకును రాజ్యపు ద్వారములు తెరువబడిన ఈ రెండు సందర్భాలేగాక అంతకంటే ఎక్కువైన సందర్భాల్లో పరిశుద్ధాత్మ బాప్తిస్మం సంభవించినట్టు కొందరు ఈ లేఖనాన్ని చూపబూనారు. బర్నర్ చాల మంచిగా యిలా సూచించాడు,

> క్రీస్తులోనికి బాప్తిస్మం అనేదానికి మించి, కొందరు క్రైస్తవులు మాత్రమే పొందిన ఈ వచనం రెండవ, వెనుక వచ్చిన, వేరైన పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని గూర్చి మాట్లాడినట్టు వ్యాఖ్యానించబడినట్టయితే, లేఖన భాగంలోని మాటలకు మాత్రమే బలత్కారం జరుగులేదుగాని – ''అంత ... అంత'' – కొరింథీయుల సందర్భంలో దాని ఉద్దేశమంతటికి బలత్కారం జరిగింది. యేసు క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవారందరి యొక్క ఏకత్వమే కొరింథీ వర్తమానంలోని పౌలు యొక్క భారమైయుంది.[7]

విశ్వాసులైనవారందరిని ఒక్క శరీరంలో పెట్టి ఏకం చేసిన ఈ ఒక్క బాప్తిస్మాన్ని అందరు పొందినట్టు పౌలు తెలిపాడు. అంటే క్రైస్తవులందరు ఈ ఒక్క బాప్తిస్మాన్ని పొందారనేది ఈ వాదంలో గుప్తమైయుంది. గనుక, వారి జాతి, పూర్వ చరిత్ర లేక సామాజిక అంతస్థుతో నిమిత్తం లేకుండ అందరు ఒకే దేహంలో ఉన్నారు. కొందరు ప్రత్యేకమైన వ్యక్తులే పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందియున్నట్టయితే, పౌలు ఉపదేశించుతున్నట్టు అందరు ఒక్క ఆత్మయందే బాప్తిస్మం పొందలేదని, అందరు ఏకత్వంలోనికి తేబడలేదు.

కార్యగ్రంథం ప్రకారం – నీటి బాప్తిస్మం అనే ఒకే బాప్తిస్మం విశ్వాసులందరి అనుభవంలో ఉంది. పరిమితియైన కొద్దిమందికి మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మం అనుగ్రహింపబడింది. ఈ కారణాన్నిబట్టి, నీటి బాప్తిస్మం ద్వారా విశ్వాసులందరిని ఒక్క శరీరంలోనికి పరిశుద్ధాత్మ తెస్తాడని 1 కొరింథీ. 12:13 యొక్క భావంగా మనం గ్రహించాలి. ఒక్క శరీరంలోనికి వారందరు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందారని తీర్మానించడం కార్యగ్రంథం యొక్క చారిత్రక రుజువును అంగీకరించక పోవడమే ఔతుంది.

## ముగింపు

యోహాను యొక్కయు, యేసు యొక్కయు సిద్ధపాటు పనిమీద ఆది సంఘం ఎలా నమ్మకంగా కట్టబడిందో కార్యగ్రంథం బయలుపరచుతోంది. యేసు వారికి ఏమి బోధించారో దానినే క్రైస్తవులు ప్రకటించారు ఆచరించారు. సిలువ వేయబడి తిరిగి లేచిన ప్రభువును, రక్షకుడైన యేసు రక్తమందలి వారి విశ్వాసాన్నిబట్టి, తమ పాపములనుండి శుద్ధీకరింపబడినవారు, వారి పాపములు క్షమింపబడేలా తమ జీవితాలను ఆయనకు సమర్పించుకొని బాప్తిస్మం పొందారు.

ప్రాచీన ప్రపంచాన్ని వెలిగించిన దీపపు జ్వాలలుగా వారు తమ సమర్పణనుబట్టి, యేసును వారి ద్వారా ప్రజ్వలింపజేశారు. వారి బాప్తిస్మం వారి జీవితాలకు మలుపు తిరుగు ప్రత్యేక బిందువుగా ఉంది, అది తిరిగి లోకపు చరిత్ర యొక్క మలుపు తిరుగు బిందువుగా కూడా ఉంది.

---

సూచనలు

[1]Frederick Dale Bruner, *A Theology of the Holy Spirit* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), 189. [2]Ibid. [3]Ibid., 216-17. [4]Ibid., 218. [5]A. T. Robertson, *A Grammar of the Greek New Testament*, 4th ed. (Nashville: Broadman Press, 1923), 1113. [6]Bruner, 194. [7]Ibid., 292.